క్లుప్తంగా

విధుల్లోకి తీసుకోవాలి

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఐటీ హబ్‌లో తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. నగరంలో మంగళవారం ఆమె మాట్లాడారు. గతేడాది 15మందిని విధుల్లోకి తీసుకొని, ప్రస్తుతం అర్ధంతరంగా తీసివేయడం సరికాదన్నారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకొని ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రెండు నెలల బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. ఈమేరకు కార్మికశాఖ అధికారికి వినతిపత్రం అందించారు. అనసూయ, రేఖ అనిత సంతోష్ పాల్గొన్నారు.

ధర్పల్లి బైపాస్ రోడ్డు పరిశీలన



ధర్పల్లి: మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డును మంగళవారం అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించి నిధులు మంజూరు కావడంతో వారు పనుల విషయమై చర్చించారు. పనులను వెంటనే ప్రారంభించి, నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను అధికారులు ఆదేశించారు. పీఆర్ ఈఈ శంకర్, డీఈ హైమద్ హుస్సేన్, ఏఈ బాలాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజు, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి ఉన్నారు.

సమస్యలను పరిష్కరించండి



సిరికొండ: తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని దుప్యతండా వీడీసీ ప్రతినిధులు కోరారు. ఈమేరకు వారు మంగళవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి, సమస్యలను విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. నాయకులు రవినాయక్, రాంరెడ్డి. వీడీసీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ వాసు, ప్రధాన కార్యదర్శి తిరుపతి, మోహన్, ఉపేందర్, జగన్, బావుసింగ్, చంద్రభాను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, బడాల మహిపాల్, సాయారెడ్డి, గంగారెడ్డి, సాయి, గణేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంపై అవగాహన




నిజామాబాద్ నాగారం: దాస్‌నగర్‌లోని గురుకుల డిగ్రీ కళాశాలలో మంగళవారం జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఆయుష్ విభాగం ఇన్‌చార్జి నారాయణరావు మాట్లాడుతూ.. ఆయుర్వేదంలో అన్ని వ్యాధులకు చికిత్స ఉందని అన్నారు. విద్యార్థులకు ఆరోగ్య కరదీపికలను అందజేశామన్నారు. యోగా వైద్యుడు తిరుపతి విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ సరిత, ఆయుష్ విభాగం డీపీఎం వందన, ఫార్మసిస్ట్ పురుషోత్తం, ఉమాప్రసాద్ తదితరులున్నారు.

జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలి



నిజామాబాద్ సిటీ: తెలంగాణలోని 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, అగ్రకుల పేదలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు ఉండాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ కా ర్యాలయంలో మంగళవారం నిర్వహించిన స మావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ కాంట్రాక్ట్ పనుల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చే యాలని అన్నారు. నాయకులు సబ్బనిలత, రా జశేఖర్, మారోజు సునీల్ కుమార్, శ్రీనివాస్, వడ్ల సాయి, జబ్బార్, సయ్యద్ ఉన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి పోటీలు



జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లిలో గల మహా త్మా జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో అండర్ 14, 19 జిల్లాస్థాయి క్రీడాపోటీలు మంగళవా రం ముగిశాయి. ఈ పోటీల్లో నిజామాబాద్ అర్బన్ జట్టు ఓవరల్ ఛాంపియన్‌గా నిలిచింది. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా డీసీవోలు శ్రీకర్, విమలాదేవి ము ఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ అనూష, ఉపాధ్యాయులు, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

వెలుగు దివ్వెలు.. ఎన్నో వెరైటీలు



నగర మార్కెట్‌లో దీపావళి సందడి మొదలైంది. దీపావళికి దివ్వెలే ప్రత్యేకం. ఈసందర్భంగా పండుగ రోజు వెలిగించే దివ్వెలకు గిరాకీ బాగా పెరిగింది. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు, కంఠేశ్వర్ తదితర ప్రాంతాల్లో వివిధ ఆకృతుల్లో దివ్వెలను వ్యాపారులు విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర, కలకత్తాతోపాటు పలు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకొని అమ్ముతున్నట్లు విక్రయదారులు తెలిపారు. ఆయా ఆకృతులను బట్టి దివ్వెలు సుమారు రూ.5నుంచి రూ.500వరకు లభిస్తున్నాయి. ప్రజలు విభిన్న రకాల డిజైన్ల దీపెంతలను ఆసక్తితో కొనుగోలు చేస్తున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్–నిజామాబాద్



ప్రమిదలను కొనుగోలు చేస్తున్న ప్రజలు



నగరంలో విక్రయిస్తున్న వివిధ ఆకృతుల్లోని దివ్వెలు













గోమాతకు ప్రత్యేక పూజలు



నిజామాబాద్ నాగారం: నగరంలోని పెద్ద రాంమందిర్ గోశాలలో మంగళవారం గోవత్స ద్వాదశి పర్వదినం సందర్భంగా గోకుల్ గోసేవా సమితి ఆధ్వర్యంలో మగదూడ కలిగిన ఆవును ప్రత్యేకంగా పూజించారు. మగదుడ ఉన్న ఆవును దూడను పూజించడం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయని శాస్త్రం చెబుతుందని వారు తెలిపారు. సమితి సభ్యులు రామ్మోహన్, బాలశేఖర్, టీఎస్ వ్యాస్, రాజశేఖర్, కాటిక శంకర్, నల్ల నగేష్, రామ్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



ఖలీల్‌వాడి : నగరంలోని పాలిటెక్నిక్ గ్రాండ్, కిసాన్ గంజ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాల వద్ద మంగళవారం అగ్నిప్రమాదాల నివారణపై అగ్నిమాపకశాఖ అధికారి నర్సింగ్‌రావు అవగాహన కల్పించారు. దుకాణాల వ్యాపారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. జనావాసాల మధ్య దుకాణాలు ఏర్పాటు చేయవద్దన్నారు. అగ్నిమాపకశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ ట్రాఫికింగ్‌పై..

నగరంలోని ముబారక్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ అధికారులు మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు హ్యూమన్ ట్రాఫికింగ్, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు సహ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏసీపీ సీసీఎస్ నాగేంద్ర చారి, సీసీఎస్ సీఐ సురేష్, కానిస్టేబుల్ నరేష్ పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,000	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	75,665		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నిసుకాయ	80	120	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లగ్గం(తెలుగు)-10.40,4.40 విశ్వం(తెలుగు)-1.30 7.30 వేట్టయన్(తెలుగు)-10.40
స్క్రీన్-2	వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్- (తెలుగు-3డీ) -11.00, 1.45, 4.40, 7.35, 10.30
స్క్రీన్-3	వేట్టయన్ - 1.35 పొట్టేల్ (తెలుగు)-4.40, 10.40 దేవర-పార్ట్-1(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(3డీ తెలుగు) - 11.25, 2.00 వెనమ్ (3డీ ఇంగ్లీష్) -4.35,7.10,9.45
స్క్రీన్-2	నరుడి బ్రతుకు నటన (తెలుగు)-1.05 దేవర(పార్ట్-1)- తెలుగు=4.00 జనక అయితే గనక(తెలుగు)-7.35 విశ్వం(తెలుగు)-10.35
స్క్రీన్-3	జనక అయితే గనక (తెలుగు)- 1.20 పొట్టేల్(తెలుగు)-4.20 10.25
స్క్రీన్-4	ఎంత పనిచేస్తావ్ చంటి -11.00 లగ్గం(తెలుగు)-1.55 7.50 సముద్రుడు(తెలుగు)-4.45 వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	పొట్టేల్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (తెలుగు)

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



నగరంలో ధర్నా నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

నిజామాబాద్‌అర్బన్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.7800కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అందించి, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేసి ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రయివేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలన్నారు. గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలలో కళాశాలలకు పక్కా భవనాలు నిర్మించాలన్నారు. నాయకులు శివ, శశిధర్, సాయికుమార్, సునీల్, నాగరాజు, అలంకారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

బాడీ ఫ్రీజర్ అందజేత

డిచ్‌పల్లి: మండలంలోని దూస్‌గాం గ్రామపంచాయతీకి మంగళవారం సూర్య యూత్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్‌ను అందజేశారు. యూత్ అధ్యక్షుడు కొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సాయిలు, దుర్గేష్, రవిగౌడ్, కార్యదర్శి సత్యనారాయణ, క్యాషియర్ రాజు, సభ్యులు సుమన్, రాము, లింబాద్రి, శివకుమార్, శ్రీనివాస్, జీపీ కార్యదర్శి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

నిజామాబాద్ సిటీ: బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్, తెలంగాణ బహుజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగరపు ఎల్లయ్య నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిరాములు తెలిపారు. పార్టీ నాయకులు జగదీష్, వేణు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

మోపాల్: రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్ 7వ తరగతి విద్యార్థిని సాయి ప్రసన్న ఉత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించింది. ఈసందర్భంగా మంగళవారం విద్యార్థినిని హెచ్ఎం శంకర్ అభినందించారు. సాయిప్రసన్న నవంబర్‌లో జరిగే జాతీయస్థాయిపోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నిజామాబాద్ నాగారం: నగరంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థిని శ్రీనిత స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ అండర్ 17 బాలికల పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్, కరస్పాండెంట్ శ్రీదేవి, ప్రిన్సిపల్ ఆంటోని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినిని వారు అభినందించారు. హెచ్ఆర్ లత, వైస్ ప్రిన్సిపల్ సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

5న 'ఇందూరు యువత' సమావేశం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని దుబ్బ బంగారు మైసమ్మ ఆలయ ప్రాంగణంలో నవంబర్ 5న ఇందూరు యువత స్వచ్ఛంద సేవాసంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు చిట్టిమిల హరిప్రసాద్, మద్దుకూరి సాయిబాబు మంగళవారం తెలిపారు. సమావేశంలో సంస్థ సభ్యులందరూ పాల్గొనాలని కోరారు. సంస్థ ప్రతినిధులు దారం గంగాధర్, చందా జగన్ మోహన్, పట్టేవార్ శ్రీనివాస్, రాచర్ల రాజేష్ శర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు

పదవీ విరమణ సన్మానం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని శ్రీ నూతన వైశ్య పాఠశాలలో మంగళవారం పీఈటీ సురేందర్ పదవీ విరమణ సందర్భంగా సిబ్బంది సన్మానించారు.డ్రాయింగ్ టీచర్ శ్రీనివాస్ సురేందర్ చిత్రపటం వేసి బహుమతిగా ఇచ్చారు.

పేదలకు ఇళ్లను అందించాలి

సిరికొండ : మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పేదలకు అందించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతి పత్రం అందచేసి సమస్యను వివరించారు. నాయకులు రమేష్, దామోదర్, సాయారెడ్డి, లింబాద్రి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



డిచ్‌పల్లి: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డిని మంగళవారం ఆర్మూర్ ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు. జిల్లా కిసాన్‌కెత్ ఉపాధ్యక్షుడు యెండల కిషన్, జిల్లా రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు విజయ్‌పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడికి..



నిజామాబాద్ నాగారం/ఖలీల్‌వాడి/నిజామాబాద్ సిటీ: రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్‌ను మంగళవారం పలు సంఘాల నాయకులు సన్మానించారు. నగరంలో దళిత కల్యాణ సమితి జిల్లాశాఖ ఆధ్వర్యంలో గడుగు గంగాధర్‌ను సన్మానించారు. అలాగే నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లాకోర్టు ప్రాంగణంలో ఆయనను సన్మానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతను గడుగు గంగాధర్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో పలువురు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గడుగు గంగాధర్‌ను కలిసి సన్మానించారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మోపాల్: ప్రజలు ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలి యని వ్యక్తులకు బ్యాంకు అకౌంట్ వివరాలు, ఓటీపీలు, ఆధార్, ఇతరత్ర వివరాలు చెప్పవద్దని ఎస్‌హెచ్‌వో యాదగిరిగౌడ్ సూచించారు. మండలంలోని నర్సింగ్‌పల్లిలో మంగళవారం రాత్రి పోలీస్ కళాజాత బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ మోసాలు, మూఢనమ్మకాలు, ట్రాఫిక్ నిబంధనలు, కొత్త చట్టాలు, తదితర అంశాలపై కళాకారులు పాటలు, ఆటల రూపంలో వివరించారు. ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ.. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఏఎస్సై రమేష్‌బాబు, కళాజాత బృందం సభ్యులు, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్ విద్యార్థులకు మెడిసిన్ సీట్లు



నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల చెందిన 8మంది విద్యార్థులు ఇటీవల మెడిసిన్ సీట్లు సాధించారని కళాశాల డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జి శ్రీకాంత్ తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు కట్ల సహాయ, సహజ, భాశెట్టి సంహిత్, వడ్డె అర్చన, బాగుల తనుజ, సమైక్య, అక్షయ, సుదీప్తిలకు మంగళవారం కళాశాలలో సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎస్ఆర్ కాలేజీలో ఉత్తమ విద్యాబోధన, వారంతపు పరీక్షల నిర్వహణ వల్ల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రోచర్స్ ఆవిష్కరణ



తెయూ (డిచ్‌పల్లి): తెయూ అప్లయిడ్ స్టాటిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 6న 'ఎస్సీఎస్టీసీ, టీఎస్‌సీసీఎస్టీ' సహకారంతో నిర్వహించే ఒకరోజు మ్యాథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ అవేర్నెస్ ప్రోగ్రాం బ్రోచర్స్‌ను వీసీ యాదగిరిరావు మంగళవారం ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ యాదగిరి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్, విభాగాధిపతి సంపత్ కుమార్, అధ్యాపకులు పురుషోత్తం, రాజేశ్వర్, నర్సింలు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

తెయూ వీసీకి సన్మానం

తెలంగాణ యూనివర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వీసీ టి యాదగిరిరావును ఘనంగా సన్మానించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సురేష్, బీకోజీ, డాక్టర్ రవీందర్ నాయక్, నరేశ్, మహవీర్, సుదీర్ పాల్గొన్నారు.

వైద్యులకు సర్టిఫికెట్లు అందజేత



నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వ మెడికల్ కళాశాల వైద్యులకు జాతీయ స్థాయిలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ నుంచి అడ్వాన్స్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ మంగళవారం అందజేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఫ్యాకల్టీలు ఏడాదిపాటు కర్నాటకలో శిక్షణ పూర్తి చేయగా, వారిలో నిజామాబాద్ మెడికల్ కళాశాల వైద్యులు ఉన్నారు. సర్టిఫికెట్లు అందుకున్న వారిలో వైద్యులు కిశోర్‌కుమార్, నాగమోహన్‌రావు, రేచల్ రవీనా, జలగం తిరుపతి రావు తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీకి జిల్లా జట్టు ఖరారు



నిజామాబాద్‌నాగారం: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీకి జిల్లా జట్టు ఖరారైనట్లు ఎస్జీఎస్ క్రీడల కార్యదర్శి నాగమణి తెలిపారు. ఎస్జీఎఫ్ అండర్-17 బాలబాలికల విభాగంలో రాష్ట్రస్థాయి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపికలను మంగళవారం పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. త్వరలో సంగారెడ్డిలో నిర్వహించే రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొననున్నారు. పీడీ రమేశ్, పీఈటీలు, క్రీడాకారులుపాల్గొన్నారు. అలాగే అండర్-17 బాలికల రాష్ట్ర బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌కు అగుట్ల రమేశ్ అబ్జర్వర్‌గా వ్యవహరించనున్నారు.

కానిస్టేబుళ్ల డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలి



సుభాష్‌నగర్: టీజీఎస్‌పీ కానిస్టేబుళ్ల న్యాయపరమైన డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలని, డిస్మిస్, సస్పెండ్‌ను ఎత్తేసి మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. కొన్ని రోజులుగా టీజీఎస్‌పీ కానిస్టేబుళ్లు చేస్తున్న నిరసనలపై ఎమ్మెల్యే స్పందిస్తూ మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు రోడ్డెక్కి ధర్నాలకు దిగితే ప్రభుత్వం వారిపై కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వం కానిస్టేబుళ్ల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలో మంగళవారం మండల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎల్మ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముత్యంరెడ్డి, కోశాధికారిగా కలగడ్డ రఘు, మండల ఉపాధ్యక్షులుగా దినేష్, రవికుమార్, గౌరవ సలహాదారుగా రమేష్ గోవర్ధన్, మండల కార్యవర్గ సభ్యులుగా మహేష్, భోజన్న ఎన్నికయ్యారు. జిల్లా నాయకులు వెంకటరమణ, గంగప్రసాద్, పొలాస రాములు తదితరులు పాల్గొన్నారు.